నిజామాబాద్ | కామారెడ్డి



వార్త

## గౌడ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**భిక్కనూరు, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలో సోమవారం గౌడ సంఘం ఏర్పాటు చేసిన సమావేశంలో టిటిసిఎస్ ఎన్నికలు నిర్వహించారు.ఎన్నికల అధికారి కర్ణకర్ రెడ్డి మరియు ఎక్సైజ్ సీఐ పోతిరెడ్డి సమక్షంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో గీతా పారిశ్రామిక సహకార సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌడ సంఘం అధ్యక్షుడిగా లింగాల సిద్ధ గౌడ్, డైరెక్టర్లు ఉపాధ్యక్షుడు షేర్ల రాజు గౌడ్, లింగాల స్వామి గౌడ్, లింగాల ఎల్ల గౌడ్, జేపీ చిన్న రామ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు లింగాల సిద్ధ గౌడ్ మాట్లాడుతూ... తమపై తమను ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. అభివృద్ధికి తమందరము కృషి చేస్తా ఉన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వృథాగా పోతున్న నీరు.. పట్టించుకునే నాథుడే లేరు..



**రుద్రూర్, ప్రభాతవార్త**
మానవ మనుగడకి, జీవరాశికి త్రాగునీరు ఎంతో అవసరం ఉంటుంది. కానీ త్రాగునీటిని పొదుపుగా వాడకుండా ఇలా వృథాగా చేస్తున్నారు. రుద్రూర్ మండల కేంద్రంలోని జేయన్సీ కాలనీలో గల మెయిన్ రోడ్డు పక్కన పైపు లీకేజి అయ్యి త్రాగునీరు వృథాగా పోతుందని కాలనీ వాసులు వాపోతున్నారు. త్రాగు నీరు వృథాగా పోతున్నా కూడా పట్టించుకునే నాథుడే కరువయ్యారన్నారు. ఇలా త్రాగు నీటిని వృథాగా చేస్తే ఎలా అంటూ కాలనీవాసులు ప్రశ్నింస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి పైప్ మరమ్మతులు చేయించినీటినివృథాపోకుండాచూడాలని కోరుతున్నారు.

## వేలి ముద్రల దొంగలున్నారు.. జాగ్రత్త..

- ఆధార్ బయోమెట్రిక్ లాక్ విధానం
- కేవైసీ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అప్రమత్తం
- వేలిముద్రల డేటాను సేకరిస్తున్న మోసగాళ్లు
- క్యూఆర్ కోడ్ భారినపడకుండా జాగ్రత్తలు




**నిజామాబాద్ బ్యూరో, ప్రభాతవార్త**
ఆర్థిక లావాదేవీల విషయాల్లో సిమ్‌కార్డులు కొనుగోలు చేసే సందర్భాల్లో వినియోగదారులు అప్రమత్తంగా ఉండాల్సి ఉంది. ఆధార్‌కు అనుసంధానం చేస్తూ ఎంఆధార్ టోల్ ఫ్రీ నెంబర్‌ను విని యోగించుకోవాలి. ఆధార్ కార్డు జారీ చేసినప్పుడు వేలి ముద్రలు, కనుపాపల ఐరీస్ తీసుకుని డేటాను నిక్షిప్తం చేస్తుంటారు. ఆధార్ అనుసంధానిత పథకాలలో వ్యక్తుల ధృవీకరణ క్షణాల్లో పూర్తవుతుంది. రోజురోజుకూ పెరుగుతున్న టెక్నాలజీని దృష్టిలో పెట్టుకుని వేలిముద్రల దొంగలపై అప్రమత్తంగా ఉండాల్సి ఉంటుంది. ప్రభుత్వ కార్యాలయాల్లో, వ్యాపార సంస్థల్లో ఇలాంటి మోసగాళ్లు డేటాను సేకరించి నగదు అపహరిస్తున్నారన్న ఫిర్యాదుల పర్వం ఇటీవల కాలంలో చోటు చేసుకుంటున్నాయి. నిరక్షరాస్యతను ఆసరాగా చేసుకుని తెలిసీ తెలియని అమాయకత్వంలో బ్యాంకుల వద్ద ఇలాంటి మోసాలకు నగదు డ్రా చేసే సందర్భాల్లో చరవాణిల్లో పక్కవాళ్ల కన్నుపడటంతో క్షణాల్లో డబ్బు మాయం అవుతుంది. ఇలాంటి మోసాల బారిన పడకుండా ఉండాలంటే బయోమెట్రిక్ వివరాలను లాక్‌చేసుకుని అవసరమైనప్పుడు అన్‌లాక్ చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఇందుకు సంబంధించిన సందేశాలు, ఎస్ఎంఎస్ లేదా ఎంఆధార్‌ను వినియోగించుకోవచ్చు. ఆధార్‌తో అనుసంధానమైన సిమ్‌కార్డు ఉన్న స్మార్ట్ ఫోన్‌లో ఎంఆధార్ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలి. దీనిలో ఆధార్ నంబర్ నమోదు చేసి సూచనలు పాటిస్తే పూర్తవుతుంది. తదుపరి 16 అంకెల వర్చువల్ ఐడిని సృష్టించుకోవాలి. దీనికి 24గంటలకు ఒకసారి మార్చుకోవడం ద్వారా నమోదయ్యాక యాప్‌లో ఆధార్‌కార్డు ప్రత్యక్షమవుతుంది. తదుపరి కింది భాగాన సర్వీస్ మై ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ సెంటర్ వంటి విభాగాలు ఉంటాయి. మై ఆధార్‌ను క్లిక్ చేస్తే గెట్ ఓటిపి క్యూఆర్ కోడ్, ఈకేవైసీ అంతెటికేషన్ హిస్టరీ లభిస్తుంది. దీని వలన ఆధార్ అనుసంధానమైన బ్యాంక్ ఖాతా అప్డేట్ హిస్టరీ వంటివి ఇలాంటి మోసాల భారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చుఐ యూపీఐ ద్వారా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి ఫోన్ నెంబర్ నగదు బదిలీ ద్వారానే బిల్లులను చెల్లిస్తుంటారు. ఇవన్నీ ఖాతాదారులు ఆధార్ ఫోన్ నెంబర్ జతచేస్తేనే సాధ్యమవుతుంది. అదే ఏటిఎంలో అయితే నగదును కార్డు పిన్‌ను వినియోగించుకుని ఉపసంహరిస్తుంటారు. ఇవి పట్టణాల్లో ఎక్కువగా వినియోగం ఉన్న గ్రామాల్లో మాత్రం ఏటీఎంలు అతి తక్కువగా ఉన్నాయి. గ్రామీణులకు ఆసరా పింఛన్లు తదితర ప్రభుత్వ పథకాల లబ్ధి అందించటానికి ఖాతాల్లో నగదును జమచేసేందుకు బ్యాంకింగ్ సర్వీస్ పాయింట్‌ను బ్యాంకులు నెలకొల్పాయి. ఆధార్‌తో అనుసంధానమయ్యే ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో పాటు సాధారణ బ్యాంక్ ఖాతాదారులకు ఉంటుంది. గరిష్టంగా ఒక వ్యక్తి రోజుకు రూ.30వేల వరకు బ్యాంక్ నుండి విత్‌డ్రా చేసుకోవడానికి అవకాశం ఉంది. ఇది ఇలా ఉండగా ఒక బ్యాంక్ తరపున నిర్వహించే కేంద్రంలో ఏ బ్యాంక్ ఖాతాదారుడైనా ఆధార్ అనుసంధానిత వివరాలతో వేలిముద్రలు వేసి కూడా నగదు ఉపసంహరించుకోవచ్చు. ఈ సదుపాయాన్ని ఇటీవల వివిధ ప్రాంథాల్లో నేరగాళ్లు దుర్వినియోగం చేస్తున్నారని, తద్వారా మోసాల బారినపడి నష్టపోతున్నారు. తాజాగా ఖాతాదారుల వేలిముద్రలు, ఆధార్ వివరాలు సేకరించే పనిలో బ్యాంకులు సన్నద్ధమయ్యాయి. సుదుర ప్రాంతాల్లో తమకు అనువుగా ఉన్న గ్రామాల్లోని సీఎస్‌పిల దగ్గర అట్టి వేలిముద్రల సాయంతో సంబంధిత ఖాతాల్లోని నగదును అపహరిస్తున్నారు. ఇటీవల బిహార్ రాష్ట్రంలో ఇలాంటి నేరగాళ్లు పాల్పడిన తీరుపై బ్యాంకులు అప్రమత్తమయ్యాయి. వేలిముద్రల సమాచార రక్షణకు వివరాలను లాక్ చేయడానికి బయోమెట్రిక్ లాక్‌ను టచ్ చేయాల్సిన తీరుపై బ్యాంకులలో ఖాతాదారులకు అవసరమగు సూచనలు చేస్తున్నారు. ఇదిలా ఉండగాఆధర్ వివరాల రక్షణను దృష్టిలో ఉంచుకుని బయోమెట్రిక్ లాక్ నుండే ఆధార్ లింక్ ఉంటుంది. దీనికి కూడా వర్చువల్ ఐడి ఓటీపీ వంటివి నమోదు చేశాక ఆధార్ బ్లాక్ అవుతుంది. తదుపరి వర్చువల్ ఐడిని మాత్రమే వినియోగించాల్సి ఉంది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్వహిస్తున్న ఖాతాదారుల వివరాలు, సీఎస్‌పిలో నిల్వ ఉండకుండా మార్ఫో ఆర్లి సెన్సార్ పరికరాలను వాడుతుండటం వల్ల వీటికి చెక్‌పడనుంది. ఖాతాదారులు వేలి ముద్రలు వేయగానే ఆ వివరాలు బ్యాంక్ సర్వర్‌కు వెళ్లి ధృవీకరణ పొందిన అనంతరం ఆటోమేటిక్‌గా అవి తొలగిపోతాయి. దీని వల్ల ఈ కేంద్రాల్లో లావాదేవీల్లో సురక్షితమే అయిన ఆధార్ బయోమెట్రిక్‌ను లాక్ చేసుకుంటే మోసపోయే ప్రమాదాలు తగ్గుముఖం పడతాయి. ప్రధానంగా సిమ్‌కార్డులు కొనుగోలు చేసే వినియోగదారులు ఆధార్, ఓటీపి వంటివి బ్యాంక్ లింకులతో కూడిన అనుసంధానాన్ని కేవలం ఖాతాదారులు తప్ప పక్కవారికి తెలియకుండా అప్రమత్తంగా ఉంటే వేలిముద్రల దొంగల బారినుండి రక్షంచుకోవడానికి వీలుంటుంది.

## కన్నుల పండువగా.. శ్రీ లక్ష్మీ నరసింహుని రథోత్సవం

- గోవింద.. గోవింద.. నామ స్మరణతో మార్మోగిన నింబాచలం
- రథోత్సవంలో పాల్గొన్న మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, డా.మధు శేఖర్





**భీంగల్ ప్రభాతవార్త**
జిల్లాలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రమైన నింబాచల క్షేత్రంపై సోమవారం శ్రీ లక్ష్మీ నరసింహుని రథోత్సవం (జాతర) కన్నుల పండువగా కొనసాగింది. గత నెల 30 నుంచి ప్రారంభం అయిన శ్రీ లక్ష్మీ నరసింహుని బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారి కార్తీక మాస ఉత్సవాలలో అత్యంత ప్రతిష్టమైన స్వామి వారి రథోత్సవ కార్యక్రమాన్ని ఆలయ ధర్మకర్తలు నంబి విజయ సారథి, నంబి పార్థసారథి కుటుంబీకులు నిర్వహించారు. వేద మంత్రోచ్ఛరణాల మధ్య రథ ప్రతిష్ట గావించారు. శ్రీమన్నారాయణుడిని ఆహ్వానించి షోడశోపచారములు నిర్వహించారు. రథ ప్రథమ స్థలంలో గరుత్మంతునికి ప్రాణ ప్రతిష్ట చేశారు. రథ చక్రాల్లోకి వాయు పుత్రుడిని ఆహ్వానించారు. రథ శక్తి, శాంతి హోమము నిర్వహించి, తక్షకుడిని, కర్కోటకుడిని ఆహ్వానించారు. రథ ప్రతిష్ట సంపూర్ణ ఫలం కోసం హోమము, పూర్ణహుతి అగ్ని హోత్రునికి పూజలు జరిపారు. రంగు రంగుల పూలు, విద్యుత్ దీపాలతో స్వామి వారి రథాన్ని అలంకరించారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వర్ణాలంకృతుడైన శ్రీ లక్ష్మీ నరసింహుని ఉత్సవ విగ్రహాలను రంగు రంగుల పూలతో అలంకరించిన పల్లకిలో మంగళవాయిద్యాలు, డప్పుల చెప్పుల్లు మోగుతుండగా మంగళహారతులు వెంటరాగ రథం చుట్టూ ప్రదక్షిణ గావించారు. అనంతరం శ్రీ లక్ష్మీ నరసింహుల విగ్రహాలను రథం పై ప్రతిష్టించారు. ఆలయ ధర్మకర్తలు నంబి విజయ సారథి, నంబి పార్థసారథి లు అష్ట దిక్కులకు బలి ప్రధానం గావించారు. గోవింద... గోవింద అంటూ భక్తుల జయ జయ ధ్యానలా మధ్య స్వామి వారి రథోత్సవానికి తరలివచ్చారు..

**బారులు తీరిన భక్త జనం :**
కార్తీక మాస బ్రహ్మోత్సవాలలో నిర్వహించే రథోత్సవం సందర్భంగా గర్భాలయం లో కొలువైన శ్రీ లక్ష్మీ నరసింహులను దర్శించుకునేందుకు రాత్రి నుండి భక్తులు బారులు తీరారు. అత్యంత భక్తి శ్రద్ధలతో గర్భాలయం లో కొలువైన స్వర్ణాలంకార భూషితుడైన శ్రీ లక్ష్మీ నరసింహులను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. కోరిన కోర్కెలు తీర్చి భక్తుల కొంగు బంగారంగా వెలుగొందుతున్న స్వామిని దర్శించుకుని భక్తులు తన్మయత్వం చెందారు. గర్భాలయం లోని శ్రీ లక్ష్మీ నరసింహులను రంగు రంగుల పూలతో, స్వర్ణాభరణాలతో అర్చకులు అలంకరించారు.

**పోలీసుల గట్టి బందోబస్తు..**
రథోత్సవం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆర్మూర్ ఏసీపీ ప్రభాకర్ రావు,నేతృత్వం లో భీంగల్ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై రాజ్ భరత్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు బందో బస్తు ఏర్పాటు చేశారు. గర్భాలయం లోని మెట్ల మార్గం ద్వారా దర్శనానికి వెళ్లే భక్తుల క్రమ బద్దీకరణ నుండి రథోత్సవం ముగిసే వరకు బందో బస్తు చర్యలను పకడ్బందీగా నిర్వహించారు.

**దర్శనానికి తరలి వచ్చిన ప్రముఖులు..**
కార్తీకమాసం లో నిర్వహించే రథోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర రోడ్డు భవనాలు, శాశనసభ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి హాజరయ్యారు. స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి రథోత్సవాన్ని ప్రారంభించారు. రథోత్సవ కార్యక్రమం లో డాక్టర్ మధుశేఖర్, బీజేపీ నాయకుడు పెద్దోళ్ల గంగారెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ కన్నె ప్రేమలత, కన్నె సురేందర్, జడ్పిటీసీ రవి, ఎంపీపీ ఆర్మూర్ మహేష్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దొనకంటి నర్సయ్య, రైతు బందు మండల అధ్యక్షులు శర్మ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## భాస్కర్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన టిఆర్ఎస్ శ్రేణులు



**బాన్సువాడ నవంబర్ 7 ప్రభాతావార్త**
భాస్కర్ రెడ్డి భాస్కర్ రెడ్డికి సోమవారం ఘన స్వాగతం పలికిన టిఆర్ఎస్ నాయకులు. మునుగోడు ఉప ఎన్నికలు ముగించుకొని బాన్సులకు వస్తున్న భాస్కర్ రెడ్డికి బాన్సువాడ జెకె తాండ నుండి భారీ వాహనాలతో నియోజవర్గంలోని నసుల్లాబాద్ బీర్కూర్ కోటగిరి రుద్రూర్ వారిని చందూర్ మోస్రా మండలాల టిఆర్ఎస్ నాయకులు వందల సంఖ్యలో పాల్గొనడం జరిగింది. మునుగొడ్ ఉప ఎన్నికల విజయోత్సవంలో భాగంగా భారీ బైక్ ర్యాలీ. నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం ఉప ఎన్నికల్లో తెరాస పార్టీ భారీ విజయం సాధించింది. మన ప్రియతమ నాయకుడు యంగ్ అండ్ డైనమిక్ లీడర్ ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల డిసిసిబి చైర్మన్ గా" శ్రీ" పోచారం భాస్కర్ రెడ్డి ప్రాతినిథ్యం వహించి మన బాన్సువాడ నియోజకవర్గం పరిధిలోని నాయకులతో కలిసి ప్రచారం చేసిన చిన్న కొండూరు, మందల గూడెం గ్రామాల కు సంబంధించి 642 ఓట్ల భారీ మెజరిటీ నీ తెరాస పార్టీ సాధించింది. ఈ ర్యాలీలో తెరాస నాయకులు ఎజాజ్ మోహన్ నాయక్ పాత బాలకృష్ణ పెద్ద శ్రీనివాస్ లక్ష్మీనారాయణ గౌడ్ మహిపా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నిధులు మంజూరు

**రుద్రూర్ ప్రభాతవార్త :-**
రుద్రూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో సోమవారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి నారోజి గంగారం మాట్లాడుతూ.. ఆసుపత్రిలో మరమ్మతుల నిర్మాణ పనుల కోసం 10 లక్షలు, సబ్ సెంటర్ కోసం 15 లక్షలు రూపాయలు స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి కృషితో మంజూరు చేయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నారోజీ గంగారాం తెరాస పార్టీ మండల అధ్యక్షులు పత్తి లక్ష్మణ్, పార్టీ సీనియర్ నాయకులు అక్కపల్లి నాగేందర్, పార్టీ ప్రధాన కార్యదర్శి బాలరాజు, పార్టీ గ్రామ అధ్యక్షుడు తోట్ల గంగారం, ఎంపీడీవో బాలగంగాధర్, వైద్య అధికారి దిలీప్ కుమార్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మార్పీఎస్, ఎం.ఎస్.పి. ఆధ్వర్యంలో సనపల్లి భారతి వర్ధంతి



**కామారెడ్డి ప్రతినిధి, ప్రభాతవార్త**
కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ముందు ఎమ్మార్పీ ఎస్, ఎం.ఎస్‌పి. ఆధ్వర్యంలో సనపల్లి భారతి వర్ధంతి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు భాగయ్య మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గత మూడు సంవత్సరాల క్రితం ఎస్సీ వర్గీకరణ సాధన కోసం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం కోసం స్వయంగా భారతక్క అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.సీఎం కేసీఆర్ పోలీసులతో లాఠీ చార్జ్ జరిపించినందుకు ఆమె అక్కడక్కడే ప్రాణాలు కోల్పోవడం జరిగిందని అన్నారు. ఆమె చనిపోతూ కూడా ఎస్సీ వర్గీకరణ జరుగుతేనే మాదిగ,మాదిగ ఉపకులాలకు పోలీసులతో లాటిఛార్జ్ జరిగినందుకే ఆరోజు ఆమె చనిపోవడం జరిగిందని అన్నారు.ఇకనైనా సీఎం కేసీఆర్ మాదిగల పట్ల గౌరవంతో ఉండి ఎస్సీ వర్గీకరణ ఇప్పటికైనా జరిపించాలని మేము ప్రధానంగా మేము డిమాండ్ చేస్తున్నాం.ఆరోజు అసెంబ్లీ జరుగుతున్న సంద ర్భంలో సీఎం కేసీఆర్ అసెంబ్లీలో 25 లక్షల రూపాయలు మరియు ఆమె కుటుంబానికి ఒక జాబు కూడా ఇవ్వలేదు, ఎక్స్‌గ్రేషియా ఇస్తానని అసెంబ్లీ సాక్షిగా చెప్పడం జరిగిందని అన్నారు. ఇంతవరకు కూడా భారత అక్కకు న్యాయం కూడా జరగలేదని ఎమ్మార్పీఎస్, ఎం.ఎస్.పి ఆవేదం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.వచ్చే పార్లమెంటు సమావేశాలలో స్వయంగా సీఎం కేసీఆర్ పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా ఎం.ఎస్.పి పార్టీ ఇంచార్జ్ పద్మారావు ఎమ్మార్పీఎస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు సత్తిగారి లక్ష్మి,ఎం.ఎస్.పి కన్వీనర్ పురుషోత్తం, రాజమణి, శివాని, రాజయ్య, గోపాల్,బూదయ్య తదితరులు పాల్గొన్నారు.

## గడ్డి చుట్టే యంత్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**రుద్రూర్ ప్రభాతవార్త :-**
రుద్రూర్ మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయం ఆవరణలో ఆధ్వర్యంలో కొనుగోలు చేయబడిన గడ్డి చుట్టే యంత్రాలకు సోమవారం మండల జెడ్పిటిసి నారోజి గంగారం పూజలు నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐకెపి ఆధ్వర్యంలో కొనుగోలు చేయ బడిన గడ్డి చుట్టే యంత్రాలను అద్దెకు ఇవ్వబడుతుందని, రైతులు ఈ యంత్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి నారోజి గంగారం తెరాస పార్టీ సీనియర్ నాయకులు అక్కపల్లి నాగేందర్, కన్నె రవి, పార్వతి ప్రవీణ్, ఐకెపి సిబ్బంది, పాల్గొన్నారు.

## భారత్ జోడో యాత్రకు తరలిన నాయకుల




**ఎల్లారెడ్డి,ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్రం లో ముంగింపు దశకు చేరుకున్న సందర్భంగా మాజీ పీసీసీ అధ్యక్షులు %ఁ% నల్గొండ పార్లమెంట్ సభ్యులు ఉత్తమ కుమార్ రెడ్డి తో కలసి తెలంగాణ రాష్ట్రంలో భారత్ జోడో యాత్ర పై లభిస్తున్న ప్రజా స్పందన గురించి పాత్రికేయ మిత్రులకు వివరించిన టీపీసీసీ ఐటీ సెల్ %ఁ% తెలంగాణ రాష్ట్ర పబ్లిసిటీ కమిటి కన్వీనర్ మదన్ మోహన్, మదన్ మోహన్ ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లా నుండి వేలాదిగా తరలి వచ్చి భారత్ జోడో యాత్ర లో పాల్గొన్న కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు %ఁ% యువత,పిలుపు మేరకు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రకు కాంగ్రెస్ పార్టీ నుంచి నాయకులు పెద్దఎత్తున రావడం కామారెడ్డి జిల్లా నుండి సుమారు 10వేల మంది భారత్ యాత్రలో పాల్గొన్నారు. యాత్ర లో పాల్గోవడనికి వచ్చిన వారికి మదన్ మోహన్ గారు భోజన మరియు ఇతర సదుపాయాలు కల్పించారు.వెలదిగా తరలి వచ్చిన జనంకు, కార్యకర్తలకు,కృత్ఞతలు తెలిపారు.

## మేదరి సంఘం అధ్వర్యంలో అన్నదానం

**భీమ్‌గల్ ప్రభాతవార్త**
ఒక పుణ్యక్షేత్రం శ్రీ మన్నింబచల క్షేత్రమైన లింబాద్రిగుట్ట జాతర పురస్కరించుకొని మేదరి సంఘం అధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం చెప్పటారు. ఇట్టి కార్యక్రమంలో సుమారు 5000 భక్తులకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం పెద్ద మనుషులు ,భక్తులు పాల్గొన్నారు.



## రుద్రూర్ ఎస్ఐకి ఘన సన్మానం



**రుద్రూర్ ప్రభాతవార్త :-**
మండలం కేంద్రంలో రుద్రూర్ ఎస్ఐ గా పని చేస్తూ మూడేళ్లు పూర్తి చేసుకుని నాల్గవ యెడులో అడుగు పెడుతున్న సందర్భంగా రుద్రూర్ మండల కేంద్రానికి చెందిన పిడిగు శంకర్, ప్రవీణ్ గౌడ్ లు సోమవారం పోలీసు స్టేషన్ లో ఎస్ఐ రవీందర్‌ను శాలువతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ.. అటు పోలీసు శాఖకు మంచి పేరు తెవడంతో పాటు ఇటు అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందడంలో రుద్రూర్ ఎస్ఐకి సాటి లేరారన్నారు. సమస్యల కోసం పోలీసు స్టేషన్ కు వచ్చే వారికి ఆయన మాటలతో సునాయాసంగా పరిష్కరించి ఇరువురిని మధ్య పగలు, ప్రతికారాలు లేకుండా చేసి మంచి గుర్తింపు పొందారని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులపై గ్రామసభ

**ఎల్లారెడ్డి, ప్రభాతవార్త**
ఎల్లారెడ్డి మండలంలోని,సాతెల్లీ, రేపల్లేవాడ గ్రామములో సోమవారం ఎంపిడిఓ,గ్రామ సర్పంచ్, ఆధ్వర్యంలో,ఉపాధి హామీ పనులపై ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు. ఉపాధి హామీ గ్రామ సభలో భాగంగా గ్రామపంచాయతీ రెపల్లేవాడ గ్రామసభనందు ఉపాధి హామీ 2023 24 బడ్జెట్ తయారీలో భాగంగా నూతన పనులు గుర్తించి సభలో ఆమోదించనైంది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ ఎపిఓ,సక్కు బ్బాయి, గ్రామ పంచాయితీ,కార్యదర్శి ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ మరియు ప్రజలు గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.



